Registered No. HSE/49. [Price : Rs.**1-00** Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 18]** **AMARAVATI, TUESDAY, MAY 16, 2017.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th May, 2017.

### L. A. BILL No. 18 of 2017

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (REGULATION OF APPOINTMENTS TO PUBLIC SERVICES AND RATIONALISATION OF STAFF PATTERN AND PAY STRUCTURE) ACT, 1994.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth Year of the Republic of India as follows :-

Short title and Commencement.

**1.** (1) This Act may be called the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Act, 2017.

(2) It shall come into force with immediate effect.

Amendment of Section 4. Act No. 2 of 1994.

**2.** In the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structutre) Act, 1994, in section 4, in sub-section (2) after clause (d) the following clause shall be added, namely ,-

"(e) to any appointment to be made in compliance with the decision of Council of Ministers vide resolution CR No. 708(1)/2016, dated the 22nd August, 2016."

## STATEMENT OF OBJECTS AND REASONS

The Council of Ministers resolved, vide Resolution C.R. No. 708 (1)/2016, dated the 22nd August, 2016 to provide employment to Kum. P. V. Sindhu in a post of her choice in Group-I Services of the State in appreciation of outstanding performance in the Olympic Games as she won a Silver medal in badminton (Women) in the Olympic Games, 2016 held at Rio de Zenerio, Brezil.

The Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalization of Staff Pattern and Pay Structure) Act, 1994 prohibits recruitment in any Public Service to any post except in the manner specified in clauses (a) to (c) of sub-section (1) of Section 4 i.e. selection by Public Service Commission, Selection Committee or Employment Exchange.

For the purpose of giving effect to the above Council Resolution, Government have decided to amend Section 4 of the above Act of 1994 suitably.

The Bill seeks to give effect to the above decision.

YANAMALA RAMAKRISHNUDU
Minister for Finance & Planning
Commercial Taxes, Legislative Affairs.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND THE CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2017, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

YANAMALA RAMAKRISHNUDU
Minister for Finance & Planning
Commercial Taxes, Legislative Affairs.

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2017, మే16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 18 వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) చట్టం, 1994ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరువది ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఈ క్రింది విధంగా శాసనము చేసినది.

సంగ్రహనామము ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) (సవరణ) చట్టం, 2017 అని పేర్కొన వచ్చును.

(2) ఇది వెంటనే అమలులోకి వచ్చును.

1994లో 2వ చట్టంలోని 4వ పరిచ్ఛేదమునకు సవరణ.

2. ఆంధ్రప్రదేశ్ పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) చట్టము, 1994లోని 4వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (2) ఖండము (డి) తరువాత ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా:-

"(ఇ) 2016 ఆగష్టు 22వ తేదీ గల నెం.708 (1)/2016 సి.ఆర్. తీర్మానము ననుసరించి మంత్రిమండలి నిర్ణయమును పాటిస్తూ చేయబడునట్టి ఏదేని నియామకమునకు".

## ఉద్దేశాలు - కారణాలు

2016, బ్రెజిల్, రియో డి జెనెరియోలో జరిగిన ఒలింపిక్ క్రీడలలో బ్యాట్‌మింటన్ (మహిళల)లో వెండి పతకాన్ని గెలిచినందుకు గాను ఒలింపిక్ క్రీడలలో ఉత్కృష్ట పనితీరును ప్రశంసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ గ్రూపు-1 సర్వీసులలో ఆమె కోరుకొన్న పదవిలో కుమారి పి.వి.సింధుకు ఉద్యోగం కల్పించాలని, 2016, ఆగష్టు 22వ తేదీ గల నెం. 708 (1)/2016 సి.ఆర్. తీర్మానము ద్వారా మంత్రి మండలి తీర్మానించినది.

ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) చట్టము, 1994, 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం(1)లోని (ఎ) నుండి (సి) వరకు గల ఖండములలో నిర్దిష్టపరచబడిన రీతిలో అంటే, పబ్లిక్ సర్వీసు కమీషను, సెలక్షను కమిటీ లేదా ఉపాధి కల్పనా కేంద్రాల ద్వారా ఎంపిక చేయడం తప్ప ఏదేని ప్రభుత్వ సర్వీసులోని ఏదేని పదవికి నియామకమును నిషేధిస్తున్నది.

పై మండలి తీర్మానమును అమలు చేయు నిమిత్తం పై 1994, చట్టంలోని 4వ పరిచ్ఛేదమును సవరణ చేయవలెనని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లు పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

**యనమల రామకృష్ణుడు**

ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల మరియు

శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) (సవరణ) బిల్లు, 2017ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**యనమల రామకృష్ణుడు**
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల మరియు
శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఐ/సి).

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.